కథానిక

కవిమరణం

రచన: శ్రీ ఆర్. రామనాథరెడ్డి

(సిజీర్ రాయ్‌కవి మరణించాడు — మరణించ లేదంటాడు రచయిత. అతడు నిజంగా మృతుడా — సజీవుడా? ఎవరిచాత్త లేక దేనిచాత — ఎందుచేత అతను మరణం పొందాడు — యీచిక్కు ప్రశ్నకు జవాబే యీకథానిక. ఇహ చదవండి!—సం॥)

సిజీర్‌రాయ్ కవి మరణించాడు. ఈ విషాదవార్త యే పత్రికా ప్రకటించ లేదు. ఎక్కడా సానుభూతి సభలు జరిపి నట్టూ లేదు.

కాని నా హృదయం - సిజీర్‌రాయ్ కవి చనిపోయాడేం, పాపం! అనే విచారంతో నొచ్చుకుపోతుంది.

మొదటినుండీ చెబుతాను కథ. నేను యూనివర్శిటీనుండి విడుదల లభ్యడంతోటే, ఉద్యోగంకోసరం తెగ వెతికాను. ఎంత కాలము యేచోటు గాలించినా ఉద్యోగం చిక్కనే లేదు. నేను చాల తెలివైన వాడినిగదా అని అనుకొన్న అశాభావం పోయింది.

నా యదృష్టం కొద్దీ, నాకో పాత స్నేహితుడు దక్కాలయ్యాడు. ఇతనివల్లే నాకు "నీలకాంత్"వద్ద ప్రయివేటు మాష్టరీ వృత్తి లభ్యమైంది.

నీలకాంత్ శ్రీకాంత చౌదరికి యేకైక పుత్రుడు. శ్రీకాంతచౌదరి-కోటీశ్వరుడు. బ్రాందీ వర్తకంవల్ల కుప్పలు కుప్పలుగా గడించేడు.

"నెలకు యేభైరూపాయిలు చేతిలో కొట్టుమంటయ్. పైగా ఉచితభోజనం, వసతీని, యింకేం! ఆంతకంటే యేం గావాలి నాకు. అలా గోతుందని నే నెప్పుడేనా తలంచానా! యేభైరూపాయిలంటే ఆ రోజుల్లో యెంతో విలువ మరి.

శ్రీకాంతచౌదరి నేను హాల్లో కూచున్నాం. మాట్లల్లో ఆయన అన్నాడు: "మావాడు యిప్పుడు మెట్రిక్ చదువుతున్నాడండి. మూడు నాల్గు సంవత్సరాలు అదే తరగతిలో వుండిపోయాడు" చేతి వ్రేళ్ళను లెక్కపెట్టి, "బహుశా యిది నాలుగో సంవత్సర మనుకొంటాను. ఇప్పటికి మీరు నాలుగో సంవత్సమనుకొంటాను. ఇప్పటికి మీరు నాలుగో ఉపాధ్యాయులు. కాని యిప్పు డనుకుంటున్నాను: ప్రతీ సంవత్సరమూ మాష్టరుగారిని మార్చేడం అంత మంచి పద్ధతిగాదని. అంచాత మా వాడు మెట్రిక్యులేషన్ ప్యాసయ్యేవరకూ మిమ్మల్ని వుంచాల నుంది."

కాస్సేపాగి వికటంగా అన్నాడు "అలాగయితే కల్పావసానం (Dooms day) వరకూ చూడాలేమో!"

శ్రీకాంత చౌదరి హృదయ పూర్వకంగా నవ్వి ఆశ్చర్యంగా చూస్తున్నాడు. నేను దానికేమైనా చెబుతానేమోనని, అప్పుడు నేనుమాత్ర మేం చెప్పనూ!!

మళ్ళీ ప్రారంభించాడు: "నే నిర్ణయించి కొచ్చేసానండి: మా వాడికి మెట్రిక్ ప్యాస వలేడని, అయితే—"యింకా ప్రయత్నాలు చేయాల్సుంది. కదూ-పూర్తిగా చదువు మానుకోడం కంటే, ఫేలయి పోతున్నా-ప్రయత్నాలు చేస్తూనే ఉండడం మంచి పద్ధతి. అంచేత వాడి కొక ప్రయివేటు మాష్టరు తప్పక అవసరం. కదూ!—ఏమంటారు." అని నాకేసి చూచాడు. ముఖం ప్రశ్నార్థకంగా చేసి.

నేనూ అంగీకార సూచకంగా తల ఊపాను అయితే నీలకాంత్‌కు నేను ప్రయివేటు చెప్పాల్సిన పనిలేదు. అతన్ని మెట్రిక్యులేషన్ పరీక్షలో గెలుపొందేట్టు చేసే బాధ్యత నాభుజాలపై లేదు. ఈ విషయం భారం సంతోషం కలుగ నిండి.

చదువుకొన్న రోజుల్లోని పరిచయం వల్ల అతడు శుద్ధ మొద్దరతారమని, నాకు తెలుసు. ఇతను చదివే స్కూలుకు తాండ్రి పోమకుడు. ప్రతీ యేడాది-యెక్కువ మొత్తాలు విరాళంగా యిస్తుండేవాడు. దాన్ని బట్టి కుర్రాడిని ప్రతీ సంవత్సరం ప్యాస్ చేసేసేవారు. దాంతో పురాది లేకండా పోయింది.

నీలకాంత్ (నావిద్యార్థి) అన్నాడు: "మాష్టారూ మీరేమీ బాధపడనవసరం లేదండి ఒక కోటీశ్వరుని యేకైక పుత్రుడు-మెట్రిక్ ప్యాసవకపోయినా-తగాదా లేదు. బ్యాంకు చెక్కులపై సంతకం పెట్టడం వస్తే చాలదూ? నేను బాగా సంతకం చేస్తానండోయ్-మీరు నాకు ఉపాధ్యాయులుగా కంటే-సహచారిగా కావాలని కోరుకొంటాను."

అంచాత నేనూ అతనికి స్నేహితుడుగానే ఉంటూ వచ్చాను.

నేను చేస్తున్న ఉద్యోగం ఆత్మగౌరవం కలవాడెవ్వడికీ ఆనందం యివ్వలేదు. కాని యేంచేయాలి?

మరోగతి లేదు—మంచి ఉద్యోగం యింకొనాటి దొరికేపర్యంతం అంతే! నీలకాంత్ మాత్రం నాకుమహాగౌరవం యిస్తున్నాడు. తండ్రికూడ...నన్ను తానిచ్చే యాభైరూపాయిల జీతగాడిని చూస్తున్నట్లుగా కనబడలేదు.

క్రమ క్రమంగా నేనూ ఆయింటో మనిషిలా, మెలుగుతూ వచ్చేను.

నీలకాంత్‌కు చిన్నప్పుడే తల్లి పోయింది. చనిపోయేముందు మద్దులపట్టికి, ..ఒక గ్రామోఫోను ఒక రికార్డులపెట్టూ కొనిచ్చింది.

గ్రాంఫోనంటే—నీలకాంత్ చెవి కోసుకుంటాడు.

నీలకాంత్‌లో నేను గ్రహించిందెల్లా ఒకటి: అతడు తన్మయ సంగీతమంటే పడి చస్తాడు.

ఒకరోజు-నేనూ నీలకాంత్—హాల్లో కూచున్నాం. అతడు మంచి మంచి రికార్డులు పేస్తున్నాడు. పేస్తున్నా రికార్డు నాపి—తాను సిజీర్‌రాయ్ అనే తన స్నేహితుని గురించి చూస్తున్నానని-అతను వచ్చేక ఆ మర్నాడు మంచి క్రొత్త రికార్డులు తెస్తామని అన్నాడు.

"సిజీర్ మంచి మంచి రికార్డులు యేరతాడు,అతని కన్నీ తెలుసును"అన్నాడు.

"సిజీర్‌రాయ్—అంటే యెవరు?" నేను అన్నాను.

"అబ్బో! అతడు చాల ఆశ్చర్యమైన మనిషి లెండి. నాకంటే వయస్సుకు రెండేళ్ళు మాత్రమే పెద్ద.

తల్లిదండ్రులు లేరు. అతని మేనమామ జడ్జీ చిన్నతనంనుండీ అతనిపోషణలోనే పెరిగాడు.

మేనమామ మెట్రిక్ వరకూ చదివించాడు. ఇక వెనకాసరా లేకపోవడంవల్ల అంతటితో చదువు ముగించేశాడు.

మంచి కవిత్వంవ్రాస్తాడు. ఎన్నో పాటలు,- పద్యాలు, కావ్యాలు అతని కలంద్వారా వెలువడ్డాయి. కవితాధార మృదుల మంజులంగా ఉంటుంది. అతని కింటోపరస్థితి సానుకూలంగా లేక పోయింది.

క్రొత్తగా కాపురాని కొచ్చినమేనత్త జడ్జీగారికి మూడోభార్య ఫనీపాటలేని సిజీర్ తనయింటో పడివుండడం - ఆమె కేదో పెద్దబరువులా తోచింది.

అతన్ని యెక్కడికేనా - పనికి పంపించేమని భర్తను తొందరపెట్టేది."

"జోళ్లు తయారుచేసే ఫాక్టరీ అని పెంటు మేనేజరొకడు జడ్జీగారికి స్నేహమయ్యేడు. జడ్జీగారు - అతనివల్ల ఫ్యాక్టరీలో సూపర్‌వైజరు ఉద్యోగం ఒకటి యిప్పించాడు సిజీర్‌కి.

అతడు పుట్టుకతో కవిలా ఉద్భవించినా - తన మేధశక్తిని చెప్పులఫ్యాక్టరీలో సూపర్‌వైజింగ్‌కి ఉపయోగించాల్సొచ్చింది! చూశారూ!—

ఇదిగో యివ్వాళరేనే నాకో ఉత్తరం వ్రాశాడు; తన ఉద్యోగానికి స్వస్తి చెప్పి తిరిగి వచ్చేస్తున్నానని.

కాని-అతని మేనత్త అతను వస్తే చక్రుమందూ అని నా అనుమానం. హృదయం లేని మనిషి!

మనస్సుతో మట్టుకు అతన్ని ఆహ్వానిస్తుందని అనుకోను" అని ముగించాడు నీలకాంత్.

ఆమరునాడు మేము క్రొత్త రికార్డులు పేసుకుంటున్నాం. సంగీతానందవాహినిలో తేలుతున్నాం. అంతలో-పాడుగ్గా రివటలా ఉన్న ఓయువకుడు మా మధ్యకొచ్చేడు. తలవన్నా సరిగా అదుపులో లేదు. బట్టలు మాసి ఉన్నాయి. ఇంతకీ అతనేనట సిజీర్‌రాయ్ కవి. అతని ముఖంలోకి చూస్తే-అతనిలో దాగి ఉన్న మేధశక్తి ప్రస్ఫుటమౌతుంది.

ఏమోగాని...అతను నాకు క్రొత్తవాడైనా-క్రొత్తవాడిని కలుసుకున్నట్లుగా లేదు. పూర్వ స్నేహం గల పాత స్నేహితుల్లా మెలిగేం.

పాత స్నేహితుల్లా నే పిచ్చిపాటి చెప్పుకున్నాం.

మాటల్లో నే నన్నాను:" ప్రియమైన సిజీర్! మీరు మంచి ఉద్యోగాన్ని వదిలేసి వచ్చేశారు. ఏమైనా ఉద్యోగాన్ని మానేసే ముందు రెండు సార్లేనా యోచించ వలసింది.

చూడండి యీ రోజుల్లో ఉద్యోగాలు దొరకడం XXనకుసుమమై పోతుంది"

సిజీర్‌రాయ్ కవి ఉల్లాసంగా ఉన్నాడు:. "ఈ కవిత్వజోళ్ల ఫ్యాక్టరీ యెదారి జీవితంలోపడి తన కవి జీవితాల్లాసానికి స్వస్తి చెప్పలేడండి.

నేను చేసిన యీ పనికి ప్రపంచమూ కొంత బాధపడుతుంది; నాకు తెలుసు.

ఆ సూపర్‌వైజింగ్ ఉద్యోగం ఉంది చూసారూ. నేను కాకపోతే మరియెవడేనా చేయొచ్చు.

మరి యీ సిజీర్ వ్రాసే గీతావళి యెవరు వ్రాస్తారు?"

పిమ్మట తన పద్యాలు కొన్ని చక్కని శైలిలో చదివాడు. చాల రసవంతంగా అన్నాడు: "ఓసారి పెళ్లి మహోత్సవం జేమన్నాడంటే - కవులం అయిన మనం-సత్కరింపబడని, ప్రపంచకోపనాధికారులం. మనమే సంగీతోత్పత్తి కాధారభూతులం. భవిష్యత్తులో కలలు గనేదిమనం.

మన యీ వేళటి స్వప్నాలు రేపు వాస్తవికంగా రూపొందుతాయి. చూడండి!—గ్రాంఫోను రికార్డుం.

దాని ఉపరిభాగంపై మల్లు గ్రుచ్చి గీతలు పెట్టుతుంది. ఆ కంపంచాత అది రోదిస్తుంది. ఆ రోదనాధ్వనే సంగీతం. ఉత్తమ సంగీతం బాధ ద్వారానే రాగలుగుతుంది. కవులమైన మరం మానవ కష్టాలతో సన్నిహిత సంబంధం కలిగినప్పుడు-ఆబాధ సహించలేక మన హృదయాలు కవితా'హృదయంతో రోదిస్తాయి.".

నీలకాంత్ అన్నాడు: "సిజీర్!—మీరు నాతోఉండిపోండి నాన్నగారు కూడ సంతోషిస్తారు."

నీలకాంత్ ఆతిథ్యం—సిజీర్ అంగీకరించినట్లు కనబడలేదు. తాత్కాలికంగా అల్లా ఒప్పుకున్నాడేమో నని నా అనుమానం —తర్వాత—

చేవ్రాతలోనున్న తన రచనలన్నీ చూపించి, వివిధ పత్రికా సంపాదకులతోను-పబ్లిషర్సుతోను తనకుగల సంబంధాన్ని వివరించాడు.

ఒకరోజు—సిజీర్ పడుకునే మంచం పై-ఒక కాగితం పడేసిఉంది.

అది సిజీర్ వ్రాతలోనే ఉంది.

మేమంతా ఆ క్రొత్తతో చదివాం! అందులో—

"నాప్రియతమ నీలకాంత్! నీవు దయతో నాకిచ్చిన ఆతిథ్యానికి సదా కృతజ్ఞుడనై యుంటాను. కాని నాకు వెళ్లాల నుంది. నేను వెళ్లేముందు-నన్నీ ప్రపంచంలో-నిలబడనీలేని,- పెంచలేని నా విలువ లేని పద్యాల్ని-గీతాల్ని మంట కాహుతి చేసాను.

ఈ జీవితంతో నాకేం సంబంధంలేదు. తెగద్రెంపులు చేసుకోవాలనుంది—

—ఇక సెలవు, ప్రేమతో,

నీ, సిజీర్‌రాయ్"

అని ఉంది.

మా కదోలా ఐపోయింది, మేమంతా చాల విచారించాం.

* * *

చాల సంవత్సరాలుగడిచిపోయినాయి. నాకు ఓ బ్యాంకులో గుమస్తాగిరీ లభించింది. నేను చేసే పనేమంటే-పెద్ద పెద్ద పుస్తకాలుంటాయి - అందులో యితరుల డబ్బు అక్కౌంటుచేసి పదిలంచేయడం.—

అప్పుడే శ్రీకాంత్‌చౌదరి వార్తాక్యం చాత పోయాడు. ఏకైకవారసుడు నీలకాంత్‌గూడ ఓ నాడు తప్పక్రాగి ప్రాణాలు విడిచాడు.

నేను పనిచేసేదో సామాన్యమైనదేంకు. ఎప్పటికేనా వృద్ధిలోకి వస్తుందనే ఆశఉంది.

ఒకరోజు - బ్యాంకు నడిపించే బోర్డు ఆఫ్ డైరక్టర్సుకు, (Board of Directors) చైర్మన్ (Chairman) గా ఓ కోటీశ్వరుడు క్రొత్తగా వస్తున్నాడని - మాకు తెలిసింది.

ఆతనిపేరు - సిజీర్ అని ఆ పేరు నన్నుకొంత తికమకలుపెట్టింది - నాకు పరిచయమైన పేరులా అనిపించింది.

నానుసస్సు పూర్వపు అనుభవాలపై పోయింది. వెనక పదిసంవత్సరాలక్రితం-సిజీర్‌రాయ్ అనే కవిమాత్రం ఉండేవాడు మరి - మరికొంతసేపటికి నాకు నేనే నవ్వుకొన్నాను. సిజీర్‌రాయ్‌లాంటి పేర్లు ఒక్కడికే ఉంటవన్న గ్యారంటీ యేముంది. ప్రపంచంలో అనేకమంది సిజీర్‌రాయ్ లుండచ్చు! దానికేమిటి?" అనుకున్నా.

మా బ్యాంకు చైర్మన్‌ను కలుసుకునేందుకు వెళ్లేను. చూస్తే పూర్వపు సిజీర్‌రాయ్ కవే- నాప్రియుడే స్వస్తేనే! అబ్బ! యెంతగా మారి పోయాడు! పది సంవత్సరాలయింది చూసి.

పూర్వం సన్నంగా చిక్కిపోయి ఉండేవాడు. ఇప్పుడైతే లావుగా బలిసిపోయేడు.

పది సంవత్సరాల్లో-యెంతలేదా! గుర్తుపట్ట లేనంతగా మారిపోయాడు.

ఐనా నేను గుర్తించ గలిగాను. కాని అతనూ నన్ను మర్చిపోలేదు. అతనికి నాకూ మధ్యగల పూర్వపు గౌరవాదరాలు మాని పోనూలేదు.

సిజీర్ అన్నాడు—"ఏమండి! చాల ఆశ్చర్యంగా చూస్తున్నట్టున్నారు. అప్పటి మీద కొంచెం లావైనట్లున్నాను కదూ! ఎట్లయితే మిమ్మల్ని తిరిగి కలుసుకున్నందుకు చాల సంతోషంగా ఉంది-మీరు నావింట రాకూడదూ?"

సరేనని అతని కూడ వెళ్లుతున్నాను. ఒక్కరగంటలో తన రోల్సురాయిస్ కారులో-హాయిగా ప్రయాణిస్తూ తాను నివసించే స్వంత బంగళా చేరుకొన్నాం. డ్రాయింగు రూంలో-అతని కెదురుగా సోఫాపై నేను కూచున్నాను. ఆభవనం-వివిధ సామానులతో యెంత వైభవంగా ఉందని!

అంత నన్ను సంబోధించి-తన కథనిట్లు చెప్పడం ప్రారంభించాడు సిజీర్—

"నేను వ్రాసే కవిత్వం /నన్ను నా ప్రాణాన్ని పోషించలేదని తెలుసుకున్నాను. మానవ సంఘంలో కవిగా బ్రతకడం నీచమను కొన్నాను.

సంఘంలో గౌరవాన్ని పొందాలంటే డబ్బేమూలమనుకొన్నాను. నేను డబ్బు సంపాదించక పోతే సంఘంలో నాకు స్థానముండబోదని అభిప్రాయ పడ్డాను.

ఈ ఆలోచనతో నాకు పిచ్చెత్తి పోయింది. ప్రాణం రెపరెపకొట్టుకుంది.

దాంతో నారచనలన్నీ-నా కొద్దిపాటి కీర్తికి కారణమైన వ్రాతలన్నీ - మంట కాహుతి చేసేశాను.-ఇక చేసేదేమంది!

ప్రపంచంలో నాయదృష్టం యెక్కడ పండుతుందో అని గాలించడం మొదలెట్టాను. చాలాకాలం-ఎన్నోస్థలాలు తిరిగి తిరిగి వేసారాను. ఎన్నోకష్టాలు-అవాంతరాలూ యెదుర్కొవాల సొచ్చింది.

చిట్టచివరకు మిస్టర్ చౌదరితో నాకు సంబంధం కలిగింది. మిస్టర్ చౌదరి కొప్ప కలపర్తకుడు.

నన్ను-నాప్రతుభనూ చూచి తనపనిలో పెట్టుకున్నాడు. నేను నావిధులు సంతృప్తికరంగాను, నమ్మకంగానూ చేస్తూ వచ్చేను. వర్తకమంతా పొదుపుగా ఒక ఫక్కీలో నడిపించాను. క్రమంగా అతనికి కుడి భుజంలా నిలబడ గలిగాను. తన కూతురు నిచ్చినాకు పెండ్లిచేశాడు

తన వ్యాపారం అనేక విధాలుగా అభివృద్ధి పరిచాను

కొంత కాలానికి చౌదరి కాలం చేశాడు. ఇక నేనే వ్యాపారానికి అధినేత నయ్యాను".

సిజీర్ జీవితం యిప్పుడు చాల మారిపోయింది. కవులకు తూర్పీభావంతో చూస్తున్నాడు-నిలువలేని వాగ్లంటున్నాడు. వాళ్ళది నీచపు బ్రతుకంటున్నాడు.ఒకప్పటి తన కవిజీవితాన్ని తలంచుకొని సిగ్గుపడుతున్నాడు.

మళ్ళీ తన ధోరణి ప్రారంభించాడు—"ఈ సంగీతం పాడే వాళ్ళ స్థితి మరీ దౌర్భాగ్యం. నేను యిపుడు ఆనందించే సంగీతం ఒకటే—డబ్బు సంపాదన. పూర్వ—సంగీతం నాకిపు డాయాసం, అసహ్యమూను. డబ్బు సంపాదనా సంగీతం నాకిపుడు ప్రియతమం.

పచ్చని చెట్ల శిఖరాల నుండి చల్లగా వీచే మందమారుతం సురించి వర్ణిస్తూ మాట్లాడితే కాదు మరి—కవులు చెట్లని యే దృష్టితో చూడనీ—అదికాదు మనకు కావలసింది—

నే నిపుడు చెట్లను—ఆహా! యీ చెట్టు మంచి కలప చేస్తుందిరా" అనే దృష్టితోనే చూస్తాను.

జీవితంలో—తీయదనమూ, ప్రకాశమానమూ, సంస్కృతి, ఉత్తమాదర్శాలు యింకా అవీ...యివీ—వాటి గురించి నా వద్ద ప్రస్తావిస్తే కాదు మరి!

నా క్కావలసిందెల్లా యిపుడు డబ్బు-యెక్కువ సంపాదన. ధనం గలవాడే అధికుడు శక్తిమంతుడు, సంతోషి ఒకటేమాట చెప్పాలంటే—డబ్బు యేదైనా చేస్తుంది.

పూర్వం నన్ను లెక్కచేయనివాళ్లు, నన్ను తిట్టిపోసిన వాళ్లంతా యిపుడు నన్నాశ్రయిస్తున్నారు.

చూడండి! డబ్బు ప్రభావం!"

"నాకిపు డొకేదృష్టి—మంచి మంచి చెట్లు పెదకడం-కలపచేయడము-అమ్మేసి యెక్కువ డబ్బు సంపాదించడమూ—బ్యాంకు అక్కౌంటులు నింపేడం.

అంతకంటే మనుష్యుడు కోరదగిందేమిటి? నా జీవితంలో నేను పాడుపుతున్నానని అనుకోను—నేను జయం గలవాడినే." అని సగర్వంగా నవ్వాడు గట్టిగా. అతని నవ్వులో-ఆనందం మత్సరం-ఆత్మ సంతృప్తి, ప్రస్ఫుట మౌతాయి.

మా క్రొత్త చైర్మన్ చలవవల్ల నేను బ్యాంక్ డెవలప్ మెంటు ఆఫీసరు కాగలిగాను. నాపై అతని కింతపాటి దయా దాక్షిణ్యాలున్నందు కిపే నావందనాలు. సిజీర్ కాకపోతే నేనింకా ఆ చిన్న గుమస్తాగిరీలోనే ఉందును—కాని నన్నో బాధ యేడిపిస్తుంది; అతడు,-అసలు సిజీర్ రాయ్ కవి కాదా-అవునా" అని. అసలు సిజీర్‌రాయ్ కవి చనిపోయి ఉంటాడు. అతని రూపమే తిరిగి—కలపవర్తకుడైన కోటీశ్వరుడిగా మారిందేమో!!!

ప్రపంచం అంతా సిజీర్‌రాయ్ వంటి ఉత్తమోత్తము కవిని పోగొట్టుకొన్నందుకు ఒకప్పుడు దుఃఖంలో మునిగిపోయింది.

ఇప్పుడు సిజీర్ కట్టెలు పడగొట్టించి కలప చస్తున్నాడు.

ఈ పని—సిజీర్ కాకపోతే మరియెవ్వడైనా చేయొచ్చు! కాని—సిజీర్‌రాయ్ కవి వ్రాయగలిగిన రచనలు యెవ్వరు వ్రాయగలరు —అతని చేతిలోండా ప్రభవించే యెన్నో గీతాలు పద్యాలు-ప్రపంచముఖం చూడకండానే నిలిచిపోయినయ్.

సిజీర్‌రాయ్ జీవితం మారిపోయింది. అతనిలోని పూర్వపు కవి జీవితం చచ్చిపోయింది. పూర్వ కవి, సిజీర్‌రాయ్ యిప్పుడు ప్రపంచంలో లేడు. ప్రపంచానికి రహస్యం తెలీదు; అంచాత పూర్వపు కవిని పోగొట్టుకొన్నందుకు దుఃఖించింది; ఇప్పు డతడు చచ్చిపోయాడనుకుంటుంది.

అజిత్ కృష్ణబాసు వ్రాసిన కథకు అనువరణ.

Latest
KRP
MODELS



మాడల్ 476 యు/బి-6 వాల్వ్స్ 3 బ్యాండు ఆల్‌వేవ్ ఎ సి/డి సి డై బ్యాటరీతో కలిసిన సూపర్‌హెట్—ధర రు. 360/-



మాడల్ ఆల్ ఇండియా — 4 వాల్వ్స్ 2 బ్యాండు, షార్టు అండ్ మీడియం వేవ్ డై బ్యాటరీ సూపర్‌హెట్ — ధర రు. 225/- బ్యాటరీ ప్రత్యేకం—ధర రు. 30/-

మాడల్ 496 బి—6 వాల్వ్స్ 3 బ్యాండు ఆల్‌వేవ్ డై బ్యాటరీ సూపర్‌హెట్ ధర రు. 360/- బ్యాటరీ ప్రత్యేకం—ధర రు. 30/-



మాడల్ 495 యు-5 వాల్వ్స్ 3 బ్యాండు ఆల్‌వేవ్ ఎ సి/డి సి సూపర్‌హెట్ ధర రు. 230/-

SOLE AGENTS
KAR & CO.
2, THAMBU CHETTY ST MADRAS
SPS

ఇవియే ANACIN TRADEMARK REGISTERED

అవి ఈ ప్యాకెట్లలో అమ్మబడుచున్నవి.

ఈ జాడీలోనుంచి తీయబడి వర్తకులందరివద్ద దొరకును

"ఎనాసిన్" బిళ్లలు

ట్రేడ్ మార్కు రిజిస్టరు కాబడినది

అతి శక్తివంతముగా సహకార గుణముతో పనిచేయు ఈ ఆశ్చర్యకరమగు బిళ్లలో ఫెనాసిటిన్, కెఫీన్, నిజమైన క్వినైన్, ఆసిటిల్ సాలిసిలిక్ ఆసిడ్ శాస్త్రీయముగా మిళితపరుపబడినవి.

"ఎనాసిన్" అనగా ఏమి?

"ఎనాసిన్" అంటే ఆస్ప్రిన్‌కు మారుపేరుగాదు. అనేక సంవత్సరముల శాస్త్ర పరిశోధనలచేతను, వైద్యులు వాడుపవలనను, క్షుణ్ణముగా పరీక్షచేయబడిన ఎనాసిన్ బిళ్లలో ఫెనాసిటిన్, కెఫీన్, నిజమైన క్వినైన్, ఆసిటిల్ సాలిసిలిక్ ఆసిడ్ సమమగు పరిమాణములలో కలుపబడినవి. బాధను నివారించు లక్షణములవలననే అనుమానములోను, శస్త్రవైద్యశాలలోను దంతవైద్యులవద్దను ఇది పేరుపొందినది.

"ఎనాసిన్" ఏమి చేస్తుంది?

శాస్త్రీయముగా సమపరిమాణములలో ఈ నాలుగు ఔషధములు కలుపబడిన "ఎనాసిన్" మీ నరముల మీద సహకారగుణముతో పనిచేసి, మానసిక, శారీరకక్రమలచే కల్గిన ఉద్రేకమునకు ఉపశమనమిచ్చి, ఆరోగ్యమును కలుగజేయును. అతిత్వరగా కరగిపోవు గుణమువలన. ఈ బిళ్ల వెంటనే పనిచేయును. "ఎనాసిన్" మీకు ఉపశమనము నిశ్చయముగా ఇచ్చును.

"ఎనాసిన్" ఎట్లు పనిచేస్తుంది?

తీసికొనబడిన కొద్ది సెకండ్లలోనే, "ఎనాసిన్" బిళ్లలు మీ కడుపులో కరగిపోవును. బాధను అరికట్టు ద్రవ్యములు తక్షణమే విడుదల చేయబడి, మీ శరీరమంతటా త్వరలోనే వ్యాపించును. ఈ ఓషధుల మిశ్రమము జాగ్రత్తగ సమకూర్చుటచే, వాంతులు, మలబద్ధకము, మాంద్యము మొదలగు దుర్లక్షణములు ఉండవు. "ఎనాసిన్" లో గల అప్రతిహతమైనశక్తులతో, బాధ పోటీచేయజాలదు.

వాటియొక్క వేర్వేరు నిశ్చయగుణములనిచ్చు యీ 4 ఔషధముల సమ్మేళనముతో మీకు

"ఎనాసిన్"లో మిశ్రమమయిన ఔషధములయొక్క గుణములు అమెరికాలోని ఘనవైద్యులచే ఈ క్రింది ప్రకటనలలో దీకరింపబడినవి:—

ఫెనాసిటిన్

ఇది బాధను, జ్వరమును పోగొట్టుటకు ఎక్కువగా కోరదగిన నివారిణి అని వైద్యానుభవములవలన తెలియుచున్నది. ఇది విశ్రాంతినిచ్చు సమ్మోహనౌషధముగా పరిగణింపవచ్చును. ముఖమందలి నరముల బాధకుకూడ, ఇదిబాగాపనిచేసిన,కొన్ని కొన్ని జ్వరములలో నమ్మకముగా ఉష్ణతను తగ్గించును ఇది అనేక వ్యాధులకు ప్రయోజనకారి. మరియు యీ జాతి ఔషధములలో ఉత్కృష్టమైనది.

కెఫీన్

మాంద్యమును, బలహీనత గలవారికి కొంచెము ఉత్సాహము కల్గించుటకు వాడుచున్నారు. శ్రమపడుట వలన కలుగు తలనొప్పికి, తంటివరముల బాధలకు, కెఫీన్ తరచుగా వెంటనే ఉపశమనమిచ్చును అతి తీవ్రమైన తలనొప్పులకు, ముఖమందలి నరముల బాధలకు గూడా ఇది మిక్కిలి ఉపయోగమైనది

క్వినైన్

నవీనవైద్యమునందు కటువైన టానిక్కుగాను, జ్వరనివారిణిగాను ఉపయోగింపబడుచున్నది. కొంతవరకు బాధను తగ్గించు లక్షణములనుగూడా కలిగియున్నది. తీవ్రమైన నడుటి నొప్పులు, ముఖమందలి నరముల బాధలు, చిన్నమోతాదులచేతనే నివారణకాబడుచున్నవి.

ఆసిటిల్ సాలిసిలిక్ ఆసిడ్

తలనొప్పి, నరములబాధ మొదలగు బాధకర వ్యాధులకు విశేషముగా వాడబడుచున్నది. బాధను, జ్వరమును తగ్గించు లక్షణములను కలిగియుండుటచే ఇది మిక్కిలి ఉపయోగకరమైన ఔషధము. ఇతర మందులు పనిచేయని అనేక సమయములలో గూడా ఇది ఉపశమనమిచ్చును.

ANACIN TRADE MARK REGISTERED

"ఎనాసిన్"

ఈక్రిందివ్యాధులకు ఉపశమనమిచ్చును

తలనొప్పులు, రొంప, జ్వరములు, పళ్లనొప్పి, కండరములనొప్పి, కీళ్లనొప్పులు, నరముల బాధ మొదలైనవి.

ఇండియాలో తయారుచేయువారు. జి యో ఫ్రే మేనర్స్ అండ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి, కలకత్తా, మదరాసు, ఢిల్లీ.
వైట్‌హాల్ ఫార్మకల్ కంపెనీ, న్యూయార్కు, యు. ఎస్. ఏ. వారి నుండి లైసెన్సు పొందబడినది.